

హర్షగూడ తండాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ సాయిలు, ప్రజాప్రతినిధులు



న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

# గుండెల నిండా.. గులాబీ జెండా

- సీఎం కేసీఆర్ వచ్చిన నాటి నుంచే అభివృద్ధి
- అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం జోన్‌బృందం, నవంబర్ 4: మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం హర్షగూడ గ్రామంలో జరిగిన గడప గడపకు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు కానరాని ప్రతిపక్షపార్టీల నాయకులు.. ప్రచారంలో మాత్రం అందరికంటే ముందు గ్రామాల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన బీఆర్ఎస్ ప్రభంజనమే కనబడుతుందని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.280కోట్ల నిధులతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. రూ.40కోట్లతో అర్బన్ ఫారెస్టు పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి రూ.10 కోట్లు, రూ.450 కోట్లతో రోడ్ల అభివృద్ధి, రూ.284కోట్లు పంచాయతీ రాజ్ శాఖ, రూ.160కోట్లతో దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అభివృద్ధి నినాదంలో ముందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టనున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న నన్ను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, తుక్కుగూడ కౌన్సిలర్ బాదావత్ రవినాయక్, ఎస్టీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు లచ్యానాయక్, హర్షగూడ ఉపసర్పంచ్ రవినాయక్, ఎన్‌డీ తండా సర్పంచ్ మెగావత్ రాజునాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అంగోతు గోపాల్ నాయక్, రాములు నాయక్, దేవ్లానాయక్ వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు..

చిప్పలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్‌రాజ్, బీజేపీ మాజీ వార్డు మెంబర్ కాలేశంతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ లలిత కుమార్, సర్పంచ్ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ అరుణ కుమార్, దెబ్బడగూడ మాజీ సర్పంచ్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట..

రూ.100 కోట్లు కేటాయించి న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి న్యాయవాదులు మద్దతు ఇవ్వాలని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని కిన్నెర గ్రాండ్ హాల్‌లో నిర్వహించిన మహేశ్వర నియోజకవర్గ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ వెంట ముందువరుసలో న్యాయవాదులు నిలిచారన్నారు. ఒక్కో న్యాయవాది కొన్ని వందల మందిని ప్రభావితం చేస్తారని, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు వివరించి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, చిలకమర్రి నరసింహ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, బేర బాలకిషన్, అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, నెంటూరి రవీందర్‌రెడ్డి, మంత్రి రవీందర్‌రావు, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, మారోజు రామాచారి, కొండ్ర శ్రీనివాస్, రామ్‌నర్సింహ గౌడ్, గొడుగు శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, సాజీద్, న్యాయవాదులు రాజిరెడ్డి, రాజేశ్వర్‌రావు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలి

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, కందుకూరు, కొత్తగూడ క్రాస్ రోడ్డులో సురుసాని సురేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, నేదునూరులో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపీపీ వట్నాల శోభ ఈశ్వర్‌గౌడ్, సాయిరెడ్డిగూడలో మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచారంలో సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, జ్యోతి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, సొలిపేట్ అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కాకి రాములు, రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ కాకి రవి, మహేందర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, లక్ష్మణాచారి, యూత్ అధ్యక్షుడు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బుగ్గరాములు, సరికొండ వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, ఎలుక మేఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ సామ పాండురంగారెడ్డి, ఆనెగౌని పాండు గౌడ్, రూప్ చందర్, కొండల్‌రెడ్డి, గణేశ్, నల్లి శ్రీధర్, సంజీవరెడ్డి, జైపాల్, వెంకటేశ్‌గౌడ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ మాజీ యూత్‌వింగ్ అధ్యక్షుడు శ్యామ్‌గుప్తా తెలిపారు. ఆర్కేపురం డివిజన్ బీజేవైఎం సెక్రటరీ చింటూ యాదవ్, బీజేవైఎం నాయకులు నరేశ్, మల్లేశ్ శనివారం శ్యామ్‌గుప్తా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


### సబితాఇంద్రారెడ్డి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం సరూర్‌నగర్ డివిజన్ చెరుకుతోట కాలనీ, ఈస్ట్ పోచమ్మబాగ్ కాలనీ, నార్త్ పోచమ్మబాగ్ కాలనీ, ఎస్‌వీఆర్ఎస్ బృందావనంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పారుపల్లి దయాకర్‌రెడ్డి, ధర్పల్లి అశోక్ నాయకత్వంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను కోరారు. అంతకముందు కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి మురళీధర్‌రెడ్డి, సుదర్శన్ ముదిరాజ్, రాఘువేంద్రగుప్తా, రాజేశ్ గౌడ్, పోలే సుధామ, పోలే అరవింద్ కుమార్, సాలమ్మ, భాగ్యమ్మ, లోడి నర్సింహ గౌడ్, యాదగిరిగౌడ్, కొండ గిరిగౌడ్ తదితరులు ఉన్నారు.



### ఆడియో విడుదల చేసిన సబితా ఇంద్రారెడ్డి..

ఎన్నికల ఆడియో క్యాసెట్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మండల యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, ఐనవోలు శ్రీకాంత్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, డైరెక్టర్ సురుసాని శేఖర్‌రెడ్డి, నర్సింహ, ఎగ్గిడి గణేశ్, గొర్రెంకల రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ.. తన గెలుపు కోసం యువకులు కష్టపడి పని చేయాలని కోరారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, శ్యామ్‌గుప్తా



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన న్యాయవాదులు



నేదునూరులో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, తదితరులు



గిరిజన తండాల్లో కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న మాజీ ఎంపీపీ శోభ ఈశ్వర్‌గౌడ్, తదితరులు



చెరుకుతోట కాలనీలో కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న బేర బాలకిషన్, లోకసాని కొండల్‌రెడ్డి, తదితరులు



చెరుకుతోట కాలనీ, ఈస్ట్ పోచమ్మబాగ్ కాలనీలో..



మీర్‌ఖాన్‌పేట్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, తదితరులు